
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పెద్దపల్లి జిల్లా వార్తలు

5★

బుధవారం 3 జూలై 2024



రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా..

8లో..

బొగ్గు వేలం ప్రక్రియ రద్దు చేయాలి

8లో..

నెరవేరని లక్ష్యం



బొంపల్లిలోని తెలంగాణ క్రీడా ప్రాంగణం

- నిరుపయోగంగా 'తెలంగాణ క్రీడా ప్రాంగణాలు'
- లక్షలు వెచ్చించినా ప్రయోజనం శూన్యం
- నిర్వహణ గాలికి, తుప్పు పట్టి పోతున్న పరికరాలు
- పంచాయతీల్లో మూలన పడి ఉన్న క్రీడా కిట్లు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

జిల్లాలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. చాలా గ్రామాల్లో ఆ ప్రాంగణాలు వినియోగంలో లేవు. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ప్రాంగణాలు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. కొన్ని గ్రామాల్లో పూర్తిగా ఏర్పాటు చేయగా, కొన్ని గ్రామాల్లో మొక్కుబడిగా కేవలం బోర్డులు మాత్రమే ఏర్పాటు చేసి ఆటలు ఆడుకునేందుకు అనువుగా లేని స్థలాల్లో ప్రాంగణాలను చదును చేశారు. వీటికి తోడు వేల రూపాయలు వెచ్చించి ప్రతి గ్రామపంచాయతీకి పంపించిన క్రీడా పరికరాల కిట్లను కూడా వినియోగించుకోలేని పరిస్థితి దాపురించింది. కొన్ని గ్రామాల్లో సద్వినియోగం అవుతుండగా, మరికొన్ని గ్రామాల్లో ఆ కిట్లు గ్రామ పంచాయతీల్లో మూలుగుతున్నాయి. కనీసం వాటి సీళ్లు కూడా విప్పలేదు. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న బొంపెల్లిలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఒక గుట్ట స్థలాన్ని చదును చేసి దారి ముందు ఒక బోర్డు ఏర్పాటు చేశారు. కానీ ఆ ప్రాంగణంలో ఒక్క క్రీడా పరికరం కూడా ఏర్పాటు చేయలేదు. అసలు ఆ స్థలం ఏ ఆట ఆడుకోడానికి కూడా పనికి రాదు. అలాగే కొన్ని గ్రామాల్లో సగం సగం మాత్రమే పరికరాలను ఏర్పాటు చేశారు. మరికొన్ని గ్రామాల్లోని పాఠశాలల క్రీడా మైదానాలకే బోర్డులు



ఎలాంటి సౌకర్యాలు లేని బొంపల్లి క్రీడా ప్రాంగణం

తగిలించారు. అన్ని వసతులున్న ప్రాంగణాల్లో ఆటలు ఆడేందుకు వెళ్లే వాళ్లు కరువయ్యారు. గత ప్రభుత్వం ఏ లక్ష్యంతోనైతే ఏర్పాటు చేసిందో ఆ లక్ష్యం నెరవేరడం లేదు. వాటిని ఆదరా, బాదరాగా నిర్మించారే తప్ప అవి ఎంత వరకు ఉపయోగంలో ఉన్నాయో అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయక పోవడంతో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు వెల వెలబోతున్నాయి. వాటి నిర్వహణ గాలికి వదిలేయడంతో చాలా ప్రాంగణాల్లో గడ్డి, పిచ్చిమొక్కలు మొలకెత్తగా, క్రీడా పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి. ఈ ప్రాంగణాల పేరిట లక్షలాది రూపాయల నిధులు వృథా అయ్యాయి. గ్రామాల్లో వివిధ రకాల మౌలిక వసతులను కల్పించేందుకు గత ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకున్నది. లేబర్ కంపోనెంట్‌తో పాటు మెటీరియల్ కంపోనెంట్ నిధులను కూడా వాడుకుంటున్నారు. ప్రతి గ్రామంలో ఒక శ్మశాన వాటిక, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. రైతులకు సేవలు అందించేందుకు ప్రతి క్లస్టర్‌లో ఒక రైతు వేదికను నిర్మించారు. ప్రజలు సేద దీరేందుకు పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లెప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు.

గ్రామానికి ఒకటి చొప్పున..

అలాగే ప్రతి గ్రామానికి, పల్లెకు ఒక 'తెలంగాణ క్రీడా ప్రాంగణం'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. రెండేళ్ల క్రితం తెలంగాణ క్రీడా ప్రాంగణాలను నిర్మించారు. జిల్లాలో గల 267 గ్రామ పంచాయతీల్లో మొత్తం 353 తెలంగాణ క్రీడా ప్రాంగణాలను నిర్మించాలని నిర్ణయించారు. ఆ మేరకు కొన్ని మినహా అన్నింటిని నిర్మించారు. ఒక్కో క్రీడా ప్రాంగణానికి 4 లక్షల 30 వేల వరకు ప్రభుత్వం కేటాయించింది. కనీసం రెండు ఎకరాల స్థలంకు తక్కువ గాకుండా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ధేశించింది. ఈ ప్రాంగణాల్లో ఒకటి ముఖ ద్వారంలో పెద్ద బోర్డు, వాలీబాల్ కోర్టు, కబడ్డీ కోర్టు, ఖోఖో కోర్టు, ఎక్సర్ సైజ్‌లు చేసేందుకు మినీ బార్, లాంగ్ బార్‌లను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఖోఖో కోర్టు కోసం రెండు కర్ర పోల్స్, వాలీబాల్ కోసం రెండు ఐరన్ పోల్స్, బిగ్, మినీ బార్‌లను ఐరన్‌తో చేసిన వాటిని సమకూర్చాల్సి ఉంటుంది. కానీ వీటిని మెటీరియల్ కంపోనెంట్ కింద తీసుకోవాల్సి ఉంటుంది. దీని కింద 1,40,922 రూపాయలు కేటాయించారు. జంగల్ క్లియరెన్స్ మైదానం చదును చేసి, చుట్టూ మొక్కలు నాటేందుకు ఉపాధిహామీ పథకం 2,89,583 రూపాయల విలువైన పని దినాలను కేటాయించారు. పూర్తయిన క్రీడా ప్రాంగణాల్లో చాలా వరకు ఉపయోగంలో లేకపోవడం గమనార్హం. వివిధ స్థాయిలో చదువుకునే విద్యార్థులు, గ్రామాల్లో ఉండే యువకులు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆటలు ఆడుకునేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేస్తే ఎవరు పట్టించుకోవడం లేదు. చాలా ప్రాంగణాల్లోని మైదానాల్లో గడ్డి పిచ్చి మొక్కలు పెరిగాయి. బార్‌లను వినియోగించుకోకపోవడంతో అవి తుప్పు పడుతున్నాయి. కొన్ని ప్రాంగణాల్లో వాలీబాల్ పోల్స్‌కు నెట్‌లు శాశ్వతంగా కట్టి ఉంచడంతో అవి పాడై పోతున్నాయి.

కొన్ని ప్రాంగణాల్లో రైతులు వరి ధాన్యాన్ని ఆరబోసుకుంటున్నారు. 70 శాతానికి పైగా ఈ క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోకపోవ డంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. అలాగే వీటికి తోడు అప్పటి ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి 30 వేల నుంచి 40 వేల రూపాయల విలువైన క్రీడాకిట్లను పంపిణీ చేశారు. క్రికెట్ కిట్‌తో పాటు వాలీబాల్, ఫుట్‌బాల్, టెన్నికాయిట్‌లు, స్కిప్పింగ్ రోప్స్, తదితర పరికరాలను పంపించారు. వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదు. చాలా గ్రామాల్లో అవి మూలన పడి ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి తెలంగాణ క్రీడా ప్రాంగణాలను, క్రీడా కిట్లను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మంథని మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు

- అదనపు కలెక్టర్ అరుణశ్రీ



అవెన్యూ ప్లాంటేషన్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మంథని, జూలై 2: మంథని మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పారిశుధ్యం మెరుగు పరిచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సూచించారు. అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మంథని పట్టణంలో పర్యటించి పారిశుధ్య పనులు, నర్సరీ, పట్టణంలోని అవెన్యూ ప్లాంటేషన్‌ను మంగళ వారం పరిశీలించారు. అనంతరం మంథని పురపాలక శాఖ కార్యాలయంలో పట్టణ పారిశుధ్య, అభివృద్ధి, గ్రీనరీ పనులపై మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమ-సురేష్‌రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడు తూ పట్టణంలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నా రు. చెత్త తరలింపు రెగ్యులర్‌గా జరగాలని, పారిశుధ్య ఇన్‌స్పెక్టర్ రెగ్యులర్‌గా వార్డు లను తనిఖీ చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో అవేన్యూ ప్లాంటేషన్ సంరక్షణకు చర్యలు తీసుకోవా లని, అదేవిధంగా ప్రస్తుత సీజన్‌లో మొక్కలు పట్టణంలో నాటేందుకు అవసరమైన గుంతల తవ్వకం పూర్తిచేయాలన్నారు. అంతకుముందు పట్టణంలో మార్కెట్ యా ర్డు, నూతన పురపాలక కార్యాలయం, సమీకృత వెజ్‌నాన్, వెజ్‌మార్కెట్ నిర్మాణానికి అనువైన స్థలాలను ఆమె పరిశీలించారు. ఈసమావేశంలో మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ మునిసిపల్ వైస్ చైర్మన్ బానయ్య, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి అం దించనున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఈనెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా యాజమాన్యాల్లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులకు 2024-25 విద్యాసంవత్సరానికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొం దడానికి జూలై 15లోపు ఆన్‌లైన్ nationalawardstoteachers.eduction.gov.in అనే వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని 2ప్రతిపాదనలను సంబంధిత ధ్రువపత్రాల తో జిల్లా విద్య శాఖాధికారి కార్యాలయం సమర్పించాలని డీఈవో పేర్కొన్నారు.

గోదావరిఖనిలో భారీ వర్షం

కళ్యాణ్‌నగర్, జూలై 2: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. గంటపాటు భారీగా వర్షం కొట్టింది. రాత్రి వరకు వర్షం కొనసాగుతూనే ఉంది. దీంతో పారిశ్రామిక ప్రాంతంలోని రోడ్లన్నీ జలమయమయ్యా యి. జూన్ మాసంలో సరిగా వర్షాలు పడలేదు. జూలై మొదటి వారంలో వర్షలు మొదలయ్యాయి. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే భారీ వర్షం.

కమిషరేట్‌లో ఆకస్మిక తనిఖీలు

కోల్‌సిటీ, జూలై 2: రామగుండం పోలీస్ కమిషరేట్ పరిధిలో మంగళవారం విస్తృతంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహ నాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇన్సురెన్స్‌లు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు.

గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌లో కళా జతా



ఆర్టీసీ బస్టాండ్‌లో పాటలు పాడుతున్న కళాకారులు

కళ్యాణ్‌నగర్, జూలై 2: ఆర్‌టీసీ కళాకారులు లక్షే లక్ష్యం అనే కళా ప్రదర్శన చేసి మంగళవారం గోదావరిఖని బస్టాండ్‌లో ప్రయాణీకులను ఆకట్టుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ప్రాముఖ్యతను, మహిళ లు పాటించాల్సిన జాగ్రత్తలను కళా ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఆర్‌టీసీ డిపో మేనేజర్ నాగభూషణం మాట్లాడుతూ ప్రతి డిపో అద నంగా రూ.లక్ష నగదు ఆదాయాన్ని సంపాదించేందుకు ప్రవేశపెట్టిన లక్షే లక్ష్యం కా ర్యక్రమ ప్రాముఖ్యతను ప్రయాణికులకు వివరించారు. బస్సుల సంఖ్య, ఉద్యోగుల సం ఖ్య తగ్గినప్పటికీ ఆర్టీసీ తమ సేవలను ప్రయాణికులకు మెరుగ్గా అందిస్తుందని, త్వ రలోనే 3,335 ఉద్యోగాలు ఆర్‌టీసీలో భర్తీ కానున్నాయని, ఎలక్ట్రికల్ బస్సులు కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తాయని చెప్పారు. మహాలక్ష్మి పథకంతో ఆదాయం కూడా పెరిగిందని ఆయన చెప్పారు. కళాజాతా బృందం ప్రదర్శించిన నృత్యాలు, ప్రయాణికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గీత కృష్ణ, ఇంజనీర్ సంధ్యరాణితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

మంథనిలో..

మంథని, జూలై 2: స్థానిక ఆర్టీసీ డిపోలో కళాకారులు మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. ఆర్టీసీ సంస్థ ఆదేశాల మేరకు ప్రతి డిపో రోజుకు లక్ష సంపాదిస్తే నష్టాల్లో ఉండదనే అంశంపై కళాకారులు డిపోలోని కార్మికులకు, ఉద్యోగులకు తమ కళాప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిపో ఇన్‌చార్జి మేనేజర్ నాగభూషణం, ఏడీఎం ఏంజెల్, అధికారులు ప్రసన్నకుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ నిర్వహణపై సీపీ సమీక్ష



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీ శ్రీనివాస్

గోదావరిఖని, జూలై 2: ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ నిర్వహణ గురించి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అధ్యక్షతన పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఆప రేషన్ ముస్కాన్-ఎక్స్ టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బం ది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్, ఎడ్యుకేషన్, చైల్డ్ ప్రొటె క్షన్, హెల్త్, వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులతో సీపీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మి కులుగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్‌పై నిఘా ఉంచాలని, గతంలో రెస్క్యూ చేసిన పిల్లల పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని మరల స్కూల్‌లలో చేర్పించాలని, అదే విధంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లల ను గుర్తించి వారిని సంబంధిత హాస్పిటలల్లో చేర్పించి పరీక్షలు నిర్వహించి, చికి త్స అందేలా చూడాలన్నారు. ప్రతి షాప్ వద్ద బాల కార్మికులు ఇక్క డ పని చేయడం లేదని బోర్డులు ఏర్పాటు చేయించాలని, బాల్య వివాహాల చేయడం నేరమని, బాల్యవివాహాలపై అవగాహన కల్పిం చాలన్నారు. 18 సంవత్సరాలలోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్‌లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీల్లో, పౌల్ట్రీఫామ్‌లలో పని చేసిన, పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపో యిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్ల యితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం చేయాల న్నారు. వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుంచి విడిపోయిన తప్పిపోయిన, గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి దర్పణ్ అనే ఫేషియల్ రికగ్నైజేషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా భిక్షాటన, వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకొంటామని, ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్‌లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిం దని తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా లలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పిపోయిన, వదిలివేయబడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సీపీ గారు తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్‌బ్రాం చ్ ఏసీపీ రాఘవేంద్రరావు, సీసీఎస్ ఏసీపీ వెంకటస్వామి, పెద్దపల్లి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీధర్, మంచిర్యాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వహీద్, మంచిర్యాల డీడబ్ల్యూవో చిన్నయ్య, మంచిర్యాల డీఎంహెచ్‌వో వినీత, డీవై డీఎంహెచ్‌వో పెద్దపల్లి కృపరాణి, ఇతర డిపార్ట్‌మెంట్ల అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికా రులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి


● ప్రభుత్వ ప్రభుత్వ విప్ అడ్లూరి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మారం, జూలై 2: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లో నూతనంగా నిర్మించిన సింగిల్‌విండో, మండల పరిషత్ కాంప్లెక్స్ నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తానని చెప్పారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభు త్వం కట్టుబడి ఉందని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరుందించేందుకు త్వరగా రిజర్వాయర్ పనులకు శ్రీకారం చుట్టనున్నట్టు తెలిపారు. ఇందుకు సర్వే కొనసాగు తోందన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ముత్యాల కరు ణశ్రీ, ఎంపీటీసీ సభ్యులను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీబలరాంరెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ రజి త, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

కోల్‌సిటీటౌన్, జూలై 2: విద్యార్థులు సెల్‌ఫోన్ల మాయలో పడి విలువైన జీవితాల్ని కోల్పోవద్దని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరస్థుల ఉచ్చులో పడి ఎంతోమంది ఆర్థికంగా నష్టపోతున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండా లని సూచించారు. మహిళల భద్రత కోసం ఏ సమయంలోనైనా 100 నెంబర్ డయ ల్ చేసే లోకేషన్ ఆధారంగా వాళ్ల ముందు ఉంటామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కె.అంజయ్య, ఎస్ఐ సుగుణాకర్‌రావు, అధ్యాపకులు రజిత, శంకర్, సంపత్, రాజలక్ష్మి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌరెడ్డిపేటలో మెగా హెల్త్ క్యాంపు

పెద్దపల్లి రూరల్, జూలై 2: మండలంలోని గౌరెడ్డిపేటలో కొన్ని రోజులుగా జ్వరా లు ప్రబలుతుండటంతో మంగళవారం రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటిం టా సర్వే నిర్వహించారు. అనంతరం హెల్త్ క్యాంపులో వారి రక్త నమూనాలను సేక రించి ల్యాబ్‌కు పంపించినట్లు రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మమతా తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఇంటి చుట్టూ పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యురాలు మమత ప్రజలకు సూచించారు. ఈ హెల్త్ క్యాంపులో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖని జనరల్ ఆసుపత్రిలో
నర్సింగ్ స్టాఫ్ సిబ్బందికి వేతనాలు

కళ్యాణ్‌నగర్, జూలై 2: రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో గోదావరి ఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన 250మంది నర్సింగ్ స్టాఫ్‌కు మూడు నెలల వేతనాలు అందించినట్టు ఏవో చారి తెలిపారు. ప్రభుత్వం మార్చి నెలలో గోదావరిఖ ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 250మందికి పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, వారికి మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఎస్‌టీఓతో పాటు డీ ఎంఈ కార్యాలయంలో అధికారులతో మాట్లాడి వారికి గుర్తింపుతో పాటు ఐడెంటిఫి కేషన్, ఎంప్లాయికోడ్‌ను ఇచ్చి నట్టు ఏవో చెప్పారు.

లైసెన్స్ లేని బుక్‌స్టాల్ సీజ్

కోల్‌సిటీ, జూలై 2: ఆర్ఎఫ్‌సీఎల్‌లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులు విక్రయిస్తున్న ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బుక్‌స్టాల్‌ను మంగళవారం మున్సిపల్ ఉద్యో గి కిరణ్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెసిడెన్షియల్ జోన్‌లో బుక్‌స్టాల్‌ను, దుస్తులను ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నారని, దీనిపై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. బుక్ స్టాల్ కమర్షల్ నిర్వహించాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడపడం చట్టవిరుద్ధమన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన బుక్‌స్టాల్‌ను సీజ్ చేసినట్టు ఆయన చెప్పారు. దీనికి జరిమానా కూడా విధించినట్టు కిరణ్ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి

- జూలపల్లి మండల సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి, జూలై 2 : తమ పదవీకాలం ముగిసింద ని స్థబ్దంగా ఉండకుండా ప్రజాసమస్యల పరిస్కారంపై అధికారులు, తాజామాజీ ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమనారావు అన్నారు. మండలపరిషత్ కార్యాల యంలో మంగళవారం ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంకు ఎమ్మె ల్యే చింతకుంట విజయరమణారావు హాజరయ్యారు. ఈసందర్భంగా మండల పరిషత్ పాలకవర్గం సభ్యుల పదవీకాలం ముగింపు సందర్భంగా ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ బొద్దుల లక్ష్మీనర్సయ్య, ఎంపీటీసీ సభ్యులను సన్మానించా రు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ పదవితో పనిలేకుండా ప్రతి ఒక్కరు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. అందరి సహకారంతో మండలంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రంగారెడ్డి, ఎంపీడీవో పద్మజ, తహసీల్దార్ బషీరొద్దీన్, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, ఎంపీటీసీ సభ్యులు దండె వెంకటేశం, తమ్మడవేని మల్లేశం, మారుపాక శ్రీలత, అమర గాని మమత, గొట్టెముక్కుల రజని, కోఆప్షన్ సభ్యుడు పజలుల్లా, మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింహాయాదవ్, ఎంఈవో కవిత, ఏఓ ప్రత్యూష, డాక్టర్ సంపత్, ఏఈ సువిశాల, పలువురు అధికా రులు పాల్గొన్నారు.

జైలుకు వెళ్లి వచ్చినా మారని బుద్ధి

- చోరీకి పాల్పడ్డ నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- 8 తులాల బంగారం, 10 తులాల వెండి, రూ. 20వేలు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు


వివరాలు తెలుపుతున్న డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

మెట్‌పల్లి, జూలై, 2: మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి తప్పించుకుంటూ తిరుగుతున్న పాత నేరస్తుల్ని పోలీసులు అరెస్టు చేసిన ట్లు డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. మంగవారం మెట్‌పల్లి డీఎస్పీ కార్యాలయంలో సీఐ నిరంజన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎసై అనిల్‌కుమార్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా చెందిన మాదాపూర్ గ్రామస్థుడు దర్పల్లి సాయిలు, బాసరకు చెందిన కొసిడియా మోహన్ పలు చోరీ కేసుల్లో గతంలో జైలుకు వెళ్లి జూన్ 3న విడుదలై బయటకు వచ్చారు. దర్పల్లి సాయిలు చిన్నతనం నుంచి జల్సాల కోసం దొంగతనా లకు పాల్పడుతుండేవాడు, భార్యను హింసించడంతో వదిలిపెట్టి పోయిం ది. అప్పటి నుంచి అతనిపై 20 చోరీ కేసులతో పాటు హైదరా బాద్‌లో మర్డర్ కేసులు కూడా ఉన్నాయి. కొసిడియా మోహన్‌పై 14 చోరీ కేసులు పలు పోలీసు స్టేషన్‌లో కేసులు ఉన్నాయి.

మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన జోగిరి శంకర్ జూన్ 22 ఇంటికి తాళం వేసి షిరిడీ యాత్రకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. జూన్ 24న రాత్రి సమయంలో దర్పల్లి సాయిలు, కొసిడియా మోహన్ తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాలో ఉన్న 5తులాల బంగా రు బిస్కెట్, తులం బంగారు చైను, 2 తులాల బంగారు తీగ, 10 తులాల వెండి కండితో పాటు రూ. 1.50లక్షలను ఎత్తుకెళ్లారు. విషయం తెలుసు కున్న జోగిరి శంకర్ తిరిగి ఇంటికి వచ్చి విషయాన్ని పోలీసులకు తెలపడంతో కేసు నమోదు చేశాడు. దీంతో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లతో చుట్టు పక్కల ప్రదేశాలను సీఐ నిరంజన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్‌కుమార్ పరిశీలించారు. దొంగలను పట్టుకోవడానికి సీఐ, ఎస్సైలు గాలింపు చర్యలు జరిపారు. ఈ క్రమంలో మంగళవారం గండిహనుమాన్ ఆలయం సమీపంలో దర్పల్లి సాయిలు, కొసిడియా మోహన్‌లు అను మానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా మేడిపల్లిలో దొంగతనం చేసినట్లు, నిజామాబాద్ జిల్లాలో మూడు బైకులను దొంగిలించినట్లు అంగీకరించారు. వారి నుంచి చోరీ చేసిన బంగారం, వెండి నగలు, రూ. 20వేల నగదు, 3 ద్విచక్ర వాహనా లను స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించినట్లు తెలిపారు. చాకచక్యంగా దొంగలను పట్టుకున్న సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై అనిల్‌కుమార్, కానిస్టేబుల్ కిరణ్, సంతోష్, చైతన్య, మహేందర్‌లను డీఎస్పీ అభినందించారు.

వేములవాడలో మహిళా కండక్టర్ అత్యుత్సాహం

- ఫ్రీ బస్ కాదని మహిళా ప్రయాణికులను దించిన వైనం
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో

వేములవాడ టౌన్, జూలై 2: ఆర్టీసీ బస్సులో మహిళ కండక్టర్ ప్రయాణికులపై అత్యుత్సాహాన్ని ప్రదర్శించిన సంఘటన సోమవారం వేములవాడ పట్టణంలోని జగిత్యాల బస్టాండులో చోటు చేసుకుంది. మహిళ కండక్టర్ ప్రయాణికులతో మాట్లాడిన తీరును అక్కడే వున్న యువకుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. వరంగల్‌కు చెందిన భక్తులు వేములవాడ రాజ రాజేశ్వరస్వామి వారిని దర్శించుకుని తిరిగి కొండగట్టు అంజన్న దర్శనానికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు కోసం చూస్తున్న మహిళ ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురైంది. వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జగిత్యాల వెళుతున్న క్రమంలో కొండగట్టు వెళ్లేందుకు బస్సు ఎక్కుతున్న మహిళ ప్రయాణికులపై కండక్టర్ కోపాన్ని చూపించింది. ఇది ఫ్రీ బస్సు కాదని, చెకింగ్ ఆఫీసర్‌కు దొరికితే రూ 500 ఫైన్ కట్టాలని, ఒక్కసారి చెబితే వినపడటం లేదని బెదిరించి బస్సులోంచి దించి వేసింది. దీంతో చేసేదేమి లేక ప్రయాణికులు బస్సు దిగిపోయారు. ఈ సంఘటను గమనిస్తున్న ఓ యువకుడు తన సెల్‌ఫోన్‌లో వీడియో చిత్రికరించి సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. ఈ విషయంపై డిపో మేనేజర్ మురళికృష్ణను వివవణ కోరగా బస్సులో ప్రయాణికులు ఎక్కువగా ఉన్నా రని, వేములవాడలోని జగిత్యాల బస్టాండు నుంచి తిప్పాపూర్ బస్టాండ్ వరకు వచ్చే ప్రయాణికులు కావడంతో అలా మాట్లాడిందన్నారు. ప్రయాణికులతో అలా మాట్లాడటం సరైంది కాదని సదరు మహిళ కండక్టర్‌ను డ్యూటీ నుంచి పక్కన పెట్టామని, విచారణ చేసి నివేదికను ఉన్నతాధికారులు పంపిస్తానని తెలిపారు.

స్వదేశానికి రప్పించాలని వేడుకోలు

వెల్గటూర్, జూలై 2: విదేశంలో అనారోగ్యంతో బాధ పడుతున్న వెల్గటూర్ మండలం జగదేవ్‌పేటకు చెందిన వ్యక్తిని స్వదేశానికి రప్పించేలా కృషి చేయాలని ఆయన బంధువులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. బంధువుల సమా చారం ప్రకారం జగదేవ్‌పేటకు చెందిన గంగుల మహేష్ గత సంవత్సరం డిసెంబరు 31న ఉపాధి నిమిత్తం మాల్దీవ్స్‌కు వెళ్లాడు. ఈ మధ్యన అతడు అనారోగ్యానికి గురయ్యాడు. అక్కడ కంపెనీ యాజ మాన్యం పట్టించుకోవడం లేదు. ఇండియాకు రావడానికి ఎగ్జిట్ పర్మిషన్ కూడా ఇవ్వడం లేదు. మెరుగైన చికిత్స కోసం మహేష్‌ను స్వదేశానికి రప్పించేలా చూడాలని ఆయన బంధువు కనకయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నారుమడి ధ్వంసం

జగిత్యాలరూరల్, జూలై 2 :జగిత్యాల రూరల్ మం డలం గుల్లాజ్‌పల్లికి చెందిన కీలక నేత కొందరు వ్యక్తుల చేత తన నారుమడిని ధ్వంసం చేశారని గుల్రాజ్‌పల్లికి చెందిన కల్లెపల్లి తిరుపతి ఆరోపించారు. గుల్రాజ్‌పల్లికి చెందిన సదరు నాయకుడికి ఎన్నికల్లో అనుకూలంగా పనిచేయనందుకు భూవివాదంలో తలదూర్చి తనపై కక్ష్య సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఖతార్ దేశం నుంచి వీడియో సందేశం ద్వారా తిరుపతి తన ఆవేదన వ్యక్తపరిచాడు.

పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరి అరెస్ట్

మెట్‌పల్లి, జూలై, 2 : పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణం లో ఎలాంటి అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏప్రిల్‌లో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణంలోని కటకం ప్రకాష్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా కటకం పాన్ బ్రోకర్స్ పేరుతో వడ్డీ వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం మేరకు దాడులు చేయడానికి వెళ్లారు. దాడుల్లో ఎలాంటి ఆధారులు లేకుండా అక్రమం గా నిల్వ ఉన్న బంగారం, నగదును సీజ్ చేస్తుండగా కటకం ప్రకాష్, కటకం కార్తీక్‌లతో పాటు కుటుంబ సభ్యులు అడ్డు తగిలి పోలీసులపై దాడికి యత్నిస్తూ, దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగిం చినట్లు ఎస్సై చిరంజీవి తెలిపాడు. దీంతో వారిపై కేసు నమోదు చేసి ఈనెల 1న మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

కోనేరుకు తాళం


కోనేరు బయట ఉన్న భక్తులు

సారంగాపూర్, జూలై 2 : మండలంలోని దుబ్బ రాజన్న ఆలయంలో కోనేరుకు నిత్యం తాళం వేసి ఉంటోంది. దీంతో ఆలయానికి వచ్చే భక్తు లు నిరాశతో వెనుతిరిగి వెళ్లాల్సి వస్తోంది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజన్న ఆలయానికి ప్రతి సోమవారం స్వామి వారిని దర్శించుకు నేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఆలయానికి వచ్చిన భక్తు లు ముందుగా కోనేరు వద్దకు వెళ్లి స్నానాలు చేసి ఆలయానికి వెళ్తారు. మహాశివరాత్రి ఉత్సవాలకు తప్ప ఎప్పుడూ తాళం వేసి ఉంచుతున్నారు. దీంతో ప్రతి సోమవారం వచ్చే భక్తులు కోనేరు వద్దకు వచ్చి చూసి తాళం ఉండటంతతో నిరుత్సాహంతో వెనుదిరిగి వెళ్తున్నారు. కోనేరుకు అన్ని సౌ కర్యాలు ఉన్నప్పటికీ కూడా అధికారులు తాళం వేసి ఉంచడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల కోరిక మేరకు ప్రతి సోమవారం రోజైనా కోనేరులో నీటిని నింపి అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

రాజన్న కోడెల పంపిణీకి రంగం సిద్ధం

మూడు వందల కోడెలకు వచ్చిన దరఖాస్తులు

వేములవాడ కల్చరల్, జూలై 2: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించే నిజకోడెలను అర్హులైన రైతులకు ఉచితంగా ఉందించేందుకు రంగం సిద్ధమైంది. రాజన్న కోడెలను, ఆవుల సంఖ్య ఎక్కువ పెరగడంతో ఆసక్తి గల అర్హులైన హిందూ మతానికి చెందిన రైతులు, ఆలయ గోశాలలు, ప్రైవేటు గోశాలలు, హిందూమతాల వారికి అందించేందుకు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారులు ప్రతి పాదనలు సిద్ధం చేశారు. ఈ నెల 9వ తేదీ వరకు ఆసక్తి గల వారు రాజ న్న కోడెలకు ఆన్‌లైన్ ద్వారా, పోస్ట్ లేదా నేరుగా రాజన్న ఆలయంలో వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి దరఖాస్తులకు ఆహ్వానాన్ని పలికారు. మంగళవారం వరకు మూడు వందల దరఖాస్తులు వచ్చినట్లు ఆలయాధికారులు తెలిపారు.

నేడు ప్రభుత్వ విప్ చేతుల మీదుగా పంపిణీ..

వేములవాడ రాజరాజేశ్వరస్వామి తిప్పాపూర్ గోశాల నుంచి కోడెల ను దరఖాస్తు చేసుకున్న రైతులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందించనున్నట్లు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రతాప నవీన్ మంగళవారం తెలిపారు. రాజన్న కోడెలు కావాలని సుమారుగా మూడు వందల దరఖాస్తులు వచ్చాయని వారికి బుధవా రం మధ్యాహ్నం 2 గంటలకు రాజన్న కోడెలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్య

హుజూరాబాద్‌రూరల్, జూలై 2: హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని ఇప్పలనర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గోస్కుల సూర్యప్రకాష్‌కు హన్మ కొండ జిల్లా వేలేరుకు చెందిన వేముల వెంకటమల్లు రెండో కుమార్తె కవితతో 18 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందన్నారు. గోస్కుల సూర్య ప్రకాష్ ఐదు సంవత్సరాల నుంచి తన భూమిని అమ్ముతానని అంటుండడంతో పిల్లల భవిష్యత్తు గురించి భూమి అమ్మ వద్దని కవిత అడ్డు చెప్పేదన్నారు. అయినా వినకుండా సూర్యప్రకాష్ సగం భూమిని అమ్మేశాడన్నారు. మిగతా భూమినైనా పిల్లల మీద మీద చేపించమని కవిత అడుగుతుంటే భర్త సూర్య ప్రకాష్, అత్త సులోచన, మామ మొగులయ్యలు అవమానించి, వేధింపులకు గురి చేశారని, దీంతో తన కూతురు కవిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కవిత తండ్రి వెంకటమల్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలి

• ప్రభుత్వ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి • ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం అందించాలి • జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వి రాంచందర్

సిరిసిల్ల, జూలై2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ అధికారులు, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలను అందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లోని అడిటోరియంలో ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్‌కుమార్‌బాబు, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, రీసెర్చ్ అధికారి డి వరప్రసాద్‌తో కలిసి సమీక్షించారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు. జిల్లా అధికారులు, శాఖల వారీగా తమ నివేదికలు చదివి వినిపించారు. అట్రాసిటీ కేసుల వివరాలు, ప్రగతిని తెలిపారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ నియామకాల్లో రూల్‌ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించాలని ఆదేశించారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



రామచంద్రంను సన్మానిస్తున్న కలెక్టర్

• దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వారిపై చట్టరీత్యా చర్యలు

జిల్లాలో గతంలో జరిగిన నేరెళ్ల ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, రామరాజ్యంలో రావణకాష్టం జరిగిందని దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రామచంద్రం తెలిపారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్ష సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కమిషన్ సభ్యుడు రాంచంద్రం ఎదుట నేరేళ్ల బాధితులు ఈశ్వర్, చెప్యాల బాలరాజు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఒక బాధితుడికి రెండు కిడ్నీలు పాడయ్యాయని అతనికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ నేరేళ్ల ఘటనలో బాధితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వారికి ప్రమోషన్ వచ్చిందనే విషయం మా దృష్టికి వచ్చిందన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నేరేళ్ల ఘటనలో ఉన్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి తన వంతు కృషి చేస్తానని, నేరేళ్ల బాధితులకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నేరేళ్ల బాధితులకు న్యాయం జరగలేదని, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం నిష్పక్షపాత విచారణ జరపాలని సూచిస్తామన్నారు. ఎస్సీలకు కేటాయించిన అసైన్డ్‌భూముల పట్టాలు అందించే అవకాశంపై అధికారులతో చర్చించి తగిన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. విదేశీ విద్యా పథకం, గురుకుల పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థులకు అందుతున్న భోజనం వసతి సౌకర్యం, బెస్ట్ అవెలెబుల్ స్కూల్స్‌పై సమీక్షించామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో సకాలంలో పరిష్కారం చూపాలని, వీటిపై పార్లమెంట్‌లో 2018లో 18ఏ సెక్షన్ కింద ఎస్సీలకు అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్థులను అరెస్ట్ చేయాల్సి ఉంటుందని అన్నారు. అన్యాయం జరిగిన ప్రజలకు అండగా కమిషన్ ఉంటుందన్నారు. సమావేశంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఎస్సీ కమీషన్ డైరెక్టర్ సునీల్‌కుమార్ బాబు, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య తదితరులు ఉన్నారు.

ఒడిశా టూ వేములవాడ

• గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
• 14.59కిలోల గంజాయి సీజ్

వేములవాడ టౌన్, జూలై 2: గుట్టుచప్పుడుకాకుండా ఓ వ్యక్తి ఒడిశా నుంచి వేములవాడకు గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నాడన్న పక్కా సమాచారం మేరకు పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో టౌన్ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం మీడియా సమావేశంలో నిందితుడిని అరెస్ట్ చూపి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రానికి చెందిన పుర్తీ బిర్ష అనే వ్యక్తి ఒడిశాలోని నబరంగాపూర్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి వేములవాడ, సిరిసిల్ల చుట్టపక్కల ప్రాంతాలలో గంజాయికి అలవాటు పడినవారికి విక్రయిస్తున్నాడని అన్నారు. గంజాయిని ఎక్కువ ధరకు విక్రయించేందుకు వేములవాడకు వస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో పోలీసులు పకడ్బందీగా పట్టణంలోని చెక్కపల్లి రోడ్డు శివారులోని పెద్దమ్మ ఆలయం సమీపంలో నడుచుకుంటూ వెళుతుండగా పట్టుకున్నారని తెలిపారు. అతని వద్ద వున్న బ్యాగ్‌ను తెరిచి చూడగా 14 కిలోల 590 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించి పోలీసుస్టేషన్‌కు తరలించామన్నారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. గంజాయి కొన్న, సేవించినా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత గంజాయి భారినపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు.



వేములవాడలో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 41 కేసులలో 99 మందిని అదుపులోకి తీసుకుని 34 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో గంజాయికి అలవాటు పడిన వారిని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి గంజాయి వలన కలిగే అనర్థాలపై, కేసులపాలైతే జరిగే నష్టాల గురించి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. గంజాయికి అలవాటు పడి మానుకోలేని స్థితిలో ఉన్నవారి కోసం జిల్లాలో డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని వివరించారు.జిల్లాలో గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిసినా, చూసినా 100కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలన్నారు.

విద్యుత్ మోటార్ల దొంగను పట్టుకున్న రైతులు

• అదుపులోకి తీసుకున్న పోలీసులు

రామడుగు,జూలై2: గత కొద్ది నెలలుగా రామడుగు మండలంలోని వివిధ గ్రామాల్లో వరద కాలువకు అమర్చుకున్న మోటార్లు, వైర్ కేబుల్‌లను ఎత్తుకెళ్తూ రైతులకు మనశ్శాంతి లేకుండా దొంగను ఎట్టకేలకు మంగళవారం రైతులు పట్టుకున్నారు. మరో ఇద్దరు దొంగలు పారిపోయారు. పట్టుకున్న దొంగను రైతులు పోలీసులకు అప్పగించారు. రైతుల కథనం ప్రకారం.. రామడుగు మండలం షానగర్ గ్రామ శివారులోని వరదకాలువ పంట పొలాల కోసం ఏర్పాటు చేసుకున్న మోటార్లను గత కొద్ది నెలలుగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడుతూ రైతులకు కునుకులేకుండా చేస్తున్నారు. అయితే రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నిఘా పెట్టి రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. మంగళవారం వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తితో పాటు మరో ఇద్దరు వైర్లు దొంగిలించే ప్రయత్నంలో రైతులు ఒక దొంగను పట్టుకోగా మరో ఇద్దరు పారిపోయారు. అనంతరం పోలీసులకు అప్పగించినట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతం ఓ దొంగ పోలీసుల అదుపులో ఉండగా సదరు వ్యక్తిని విచారిస్తున్నట్లు తెలిసింది.

ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

పెద్దపల్లి రూరల్ , జూలై 2 : మండలంలోని నిట్టూరు గ్రామ శివారులో మంగళవారం ట్రాక్టర్ ఢీకొని మహిళ అక్కడికక్కడే మృతిచెందడంతో పాటు , ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన ఆరే సదయ్య అతని భార్య లక్ష్మీ (38)లు చొప్పదండిలో బోనాల పండుగకు ద్విచక్ర వాహనంపై వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న తరుణంలో నిట్టూరు గ్రామం వద్ద ట్రాక్టర్ రాంగ్ రూట్‌లో రావడంతో ఢీకొట్టగా లక్ష్మీ అక్కడికక్కడే మృతిచెందింది. సదయ్యకు తీవ్ర గాయాలైనట్లు సదయ్య సోదరులు కుమార్ తెలిపారు. రాంగ్ రూట్‌లో ట్రాక్టర్ నడపడంతో పాటు ఒకరి ప్రాణాన్ని బలిగొన్న డ్రైవర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి పోలీసులకు కుమార్ ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

కారు ఢీకొని వృద్ధురాలి మృతి

పెద్దపల్లి రూరల్ , జూలై 2: మండలంలోని పెద్దకల్వల గ్రామం వద్ద మంగళవారం కారు ఢీకొని దరావత్ సత్తమ్మ (60) అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యదాద్రి భువనగిరికి చెందిన దరావత్ సత్తమ్మ బతుకుదెరువు కోసం పెద్దకల్వల గ్రామంలో నివాసం ఉంటోంది. మంగళవారం సాయంత్రం రాజీవ్ రహదారి దాటుతుండగా కారు ఢీకొనడంతో సత్తమ్మ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి మనువడు దరావత్ వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

గొల్లపల్లి, జూలై 2: మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ జీవితం మీద విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన పాల సురేష్ (44) పరిస్థితి విషమించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎస్సై చిర్ర సతీష్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. సురేష్ కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రోగం నయం కోసం పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరి లక్షలు వెచ్చించి వైద్యచికిత్స చేయించకున్నప్పటికీ నయం కాలేదు. దీంతో జీవితం మీద విరక్తి చెంది గత నెల 29న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు వైద్య చికిత్స నిమిత్తం హుటాహుటిన జగిత్యాల జిల్లా ప్రధానాసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయిస్తున్నారు. మూడు రోజుల అనంతరం పరిస్థితి విషమించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో చిన్నారికి గాయాలు

శంకరపట్నం, జూలై 2: శంకరపట్నం మండలంలోని కేశవపట్నం పోలీస్‌స్టేషన్ సమీపంలో మంగళవారం రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఓ చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా మంగపేట మండలం కొత్తపేట గర్‌పెల్లి గ్రామానికి చెందిన చిల్ల సారయ్య రెండేళ్ల కూతురు అంజలితో కలిసి ద్విచక్ర వాహనంపై జగిత్యాల నుంచి సొంత గ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కొడూరి మొగిలి అనే వ్యక్తి మోటర్ సైకిల్‌పై కేశవపట్నం నుంచి లింగాపూర్ వైపు వెళ్తున్నాడు. కేశవపట్నం పోలీస్‌స్టేషన్ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు పక్క పక్కన ఢీ కొన్న ఘటనలో చిల్ల సారయ్యతో పాటు రెండేళ్ల చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. మొగిలికి స్వల్ప గాయాలు కాగా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. గాయపడిన వారిని హుజూరాబాద్ ఆస్పత్రికి తరలించారు.

కొండగట్టులో భక్తుల సందడి

మల్యాల, జూలై 2: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం మంగళవారం భక్తులతో సందడిగా మారింది. వేలాదిగా భక్తులు స్వామి వారి సన్నిధికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో భక్తులు స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. నూతన వాహనాలకు స్వామి వారి సన్నిధిలో పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు, పోలీసులు పర్యవేక్షించారు.

• అంజన్నను దర్శించుకున్న వేములవాడ ఈవో

వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా సోమవారం బాధ్యతలు చేపట్టిన వినోద్‌రెడ్డి మంగళవారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేసి ఆశీర్వదించగా అధికారులు సత్కరించారు. వినోద్‌రెడ్డి హనుమన్ జయంతి వేడుకలకు ఫెస్టివల్ అధికారిగా విధులు నిర్వహించారు.




అంజన్న ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు

ఎస్సారెస్పీకి స్వల్పంగా వరద

• ప్రాజెక్టులోకి 4,630 క్యూసెక్కుల నీరు రాక

జగిత్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి మంగళవారం స్వల్పంగా వరద వచ్చి చేరుతోంది. డ్యామ్‌లోకి 4,630 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తోడు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరి నీరు ప్రాజెక్టులోకి వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 90.323 సామర్థ్యానికి గాను ప్రస్తుతం 10.835 టీఎంసీల నీరు నిల్వఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 15.986 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ అవసరాలకు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 465 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 4.615 టీఎంసీల నీరు వచ్చి చేరింది.



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

హైవోల్టేజీ విద్యుత్‌తో గృహోపకరణాలు దగ్ధం

• రూ. రెండు లక్షల నష్టం

ఎల్లారెడ్డిపేట, జూలై 2: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్‌దాపేటలో మంగళవారం హైవోల్టేజీ విద్యుత్ సరఫరా కావడంతో పలువురి ఇళ్లలోని గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. గ్రామంలో దేవేందర్, మైసయ్య, దేవదాస్, దర్వేశ్‌తో పాటు మరో పది మంది కాలనీవాసుల ఇళ్లలో ఒక్కసారిగా అధిక విద్యుత్ సరఫరా అవడం వల్ల ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులు హైవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు.

మద్దతు ధరల చట్టం అమలు చేయాలి

• రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవరెడ్డి

జమ్మికుంట, జూలై 2: కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరల చట్టం అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఇటీవల పంటలకు ప్రకటించిన మద్దతు ధరలు సహేతుకంగా లేవన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకోలేదని, మద్దతు ధరలను వెంటనే సవరించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు 25శాతం పెరిగాయని, కేంద్ర వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చు తగ్గించి చూపిస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. కూరగాయలకు కూడా మద్దతు ధర ప్రకటించాలన్నారు. మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం స్వామి నాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి కనీస మద్దతు ధరల చట్టాన్ని చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాసిర సంపత్ రావు, శీలం అశోక్, కొప్పుల శంకర్, జక్కుల రమేష్, రావుల ఓదేలు, కుమార్, సమ్మయ్య, సంజీవ్, పోచయ్య, కరుణాకర్, రమేష్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

చొప్పదండి, జూలై2: గత నెల 26న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ యువకుడు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎస్ఐ ఉపేంద్ర చారీ తెలిపిన కథనం మేరకు మండలంలోని చాకుంటాకు చెందిన తడిగొప్పుల మహేందర్ (27) రెండు నెలల క్రితం 6లక్షల రూపాయలను అప్పు చేసి నగునూర్‌లో పెయింట్స్ దుకాణం ప్రారంభించాడు. వ్యాపారంలో నష్టంరావడంతో అప్పులు తీర్చలేక మనస్తాపం చెంది గత నెల 26న ఇంటిలో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహేందర్ మృతి చెందినట్లు తెలిపారు. మహేందర్ తండ్రి కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

హుజూరాబాద్ రూరల్, జూలై 2: మండలంలోని వెంకట్రావ్‌పల్లె గ్రామంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో సోమవారం రాత్రి మృతి చెందగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గాజబోయిన మల్లయ్య(37) అనే వ్యక్తి తన అత్తగారి తరుపున వచ్చిన పొలంతో పాటు అత్తగారి పొలం దున్నడానికిగాను బురద బట్టలు తీసుకుని సోమవారం సాయంత్రం వెళ్లాడు. మల్లయ్య ఫోన్‌కు భార్య లావణ్య ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చిందన్నారు. కాగా మంగళవారం ఉదయం అటుగా మల్లయ్య అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించాడు. పొలం దున్నడానికి వెళ్లిన మల్లయ్య తన పొలం దగ్గరకు వెళ్లకుండానే మధ్యలో శవమై కనిపించాడు. చనిపోయిన చోట ట్రాక్టర్ రౌండ్‌లు వేసినట్లు ఉండటం, కొంచం ముందుకు వెళ్లేసరికి మళ్లీ అలాగే ఉండటం, చేతులకు దెబ్బలు తాకి రక్తం కారుతుండటంతో ఇది అనుమానాస్పద మృతిగా కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. విషయం పోలీసులకు తెలియజేయటంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడి భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ రమేష్ తెలిపారు.



పొలంలో గాజ మల్లయ్య మృతదేహం



మల్లయ్య(ఫైల్)

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

వెల్గటూర్, జూలై 2: మండలంలోని పైడిపల్లి గ్రామానికి చెందిన రుద్ర సత్తయ్య (46) అనే వ్యక్తి మంగళవారం అప్పుల బాధతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సత్తయ్య డిష్ కాంట్రాక్ట్ తీసుకొని ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. నష్టాలు రావడంతో గ్రామంలో కొందరి వద్ద అప్పు తీసుకున్నాడు. అప్పు ఎలా తీర్చాలని మనోవేదనకు గురయ్యాడు. జీవితంపై విరక్తి చెంది మంగళవారం తెల్లవారు జామున తన భార్య పిల్లలు బయట నిద్రిస్తుండగా ఇంటిలో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సత్తయ్య భార్య రుద్ర మంజుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వివరించారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

తంగళ్లపల్లి, జూలై 2: తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన యువకుడు ఐతం అజయ్ (26) మద్యానికి బానిసై ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం... గ్రామానికి చెందిన ఐతం విజయ కుమారుడు అజయ్ మద్యానికి బానిసయ్యాడు. తండ్రి సత్తయ్య 15 సంవత్సరాల క్రితం మృతి చెందాడు. అప్పటి నుంచి తల్లి విజయ కూలీ చేస్తూ కుమారుడిని పెంచి పోషిస్తోంది. కొద్ది రోజులుగా మద్యానికి బానిసైన అజయ్ తల్లిని సైతం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ క్రమంలో మద్యానికి డబ్బులు లేక మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



అజయ్(ఫైల్)

అదుపుతప్పి బోల్తా పడిన మినీ బస్సు

• డ్రైవర్‌కు తప్పిన ప్రాణాపాయం

సిరిసిల్ల క్రైం, జూలై 2: సిరిసిల్ల పట్టణంలోని రెండో బైపాస్ రోడ్డులో మినీ బస్సు బోల్తా పడింది. మంగళవారం వేములవాడ నుంచి కామారెడ్డి వైపు వెలుతున్న మినీ బస్సు సిరిసిల్ల రెండో బైపాస్ రహదారిలో అదుపుతప్పి ఎదురుగా ఉన్న రోడ్డుపై బోల్తాపడింది. ఈ ప్రమాదం నుంచి డ్రైవర్ స్వల్పగాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ప్రమాద సంఘటనను చూసిన ఆ ప్రాంతంలోని రైతులు వెంటనే చేరుకొని డ్రైవర్‌ను బయటకు తీశారు. అతివేగంగా వెళ్లడం వల్లనే మినీబస్సు బోల్తాపడినట్లు స్థానికులు చెప్పారు. మినీబస్సులో ప్రయాణికులెవరూ లేకపోవడంతో అక్కడికి వచ్చిన వారు ఊపిరి పీల్చుకున్నారు.

కుటుంబ సమస్యలతో యువకుడి ఆత్మహత్య

కోనరావుపేట జూలై 2: కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కోనరావుపేట మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు.. పోలీసుల కథనం ప్రకారం.. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన పల్లి శ్రీకాంత్ (37) అనే యువకుడు కుటుంబ సమస్యలతో బాధపడుతున్నాడు. భార్య మధూష ఆరోగ్యం బాగాలేక నెల రోజుల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. శ్రీకాంత్ మద్యానికి బానిస అయ్యాడు. మంగళవారం ఉదయం కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లి మండల శివారులోని ఓ వ్యవసాయ బావిలో దూకి తాగిన మైకంలో ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయ బావి రోడ్డు పక్కనే ఉండడంతో బైక్‌పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు బావిలో దూకుతుండగా చూసి కాపాడే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే బావిలో మునిగిపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కోనరావుపేట ఎస్ఐ ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం కోసం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు రిషిక్, కూతురు శాన్విక ఉన్నారు.



శ్రీకాంత్ (ఫైల్)

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

ఇల్లంతకుంట, జూలై 2: మండలంలోని పత్తికుంటపల్లె గ్రామానికి చెందిన గుడిసె బాలమల్లు (50) అప్పులబాధతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. బాలమల్లు మద్యానికి బానిస కావడంతో పాటు కుమార్తె వివాహం చేయడంతో అప్పులు అయ్యాయి. దీనితో భార్య ముత్తవ్వతో తరుచూ గొడవ పడుతుండేవాడు. రెండు రోజుల క్రితం ముత్తవ్వ హైద్రాబాద్‌లో ఉండే కుమారుడి వద్దకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతురాలి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలికపై లైంగిక దాడికి యత్నం

• వృద్ధుడికి గ్రామస్థుల దేహశుద్ధి

కాల్వశ్రీరాంపూర్, జూలై 2: పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఓ గ్రామంలో ఎనిమిదేళ్ల బాలికపై 65 సంవత్సరాల వృద్ధుడు లైంగిక దాడికి యత్నించాడు. గ్రామంలోని ప్రభుత్వ సామూహిక మరుగుదొడ్ల వద్దకు మంగళవారం బహిర్భూమికి బాలిక వచ్చింది. మద్యానికి బానిసైన అదే గ్రామానికి చెందిన వృద్ధుడు బాలికను వెంబడించి వెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. ఈ విషయాన్ని గమనించిన అక్కడున్న గ్రామస్థులు వృద్ధుడికి దేహశుద్ధి చేసి బాలిక తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాలిక కుటుంబ సభ్యులు ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రేపు ఉమ్మడి జిల్లా బాలికల ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జూలై2: ఉమ్మడి జిల్లా బాలికల సబ్ జూనియర్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలను గురువారం నిర్వహించనున్నామని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డబ్ల్యూ గణపతి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 9గంటల నుంచి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటే ఉమ్మడి జిల్లా క్రీడాకారులను మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల రెండవ వారంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. పోటీలో పాల్గొనుటకు ఆసక్తి గల క్రీడాకారిణిలకు 2011 జనవరి 1 నుంచి 2012 డిసెంబరు 31 మధ్య కాలంలో జన్మించిన వారు అర్హులుగా పేర్కొన్నారు. క్రీడాకారిణీలు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ, జనన ధ్రువీకరణ పత్రంతో పాటు నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఉదయం 9గంటలకు సంఘం ఉపాధ్యక్షుడు శంకరయ్యను మైదానంలో సంప్రదించాలని సూచించారు.

నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ వాహనాల పట్టివేత

కరీంనగర్ క్రైం, జూలై2: పెండింగ్ చలాన్లు , వాహనాల నంబర్‌ప్లేట్ ట్యాంపరింగ్‌లపై కరీంనగర్‌లో మంగళవారం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పట్టుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐలు కరీముల్లాఖాన్, పర్స రమేష్, ఆర్ఐ స్వామి, ఆర్ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐ ఇషాక్ అహ్మద్, సిబ్బందితో కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట నాకా బందీ నిర్వహించారు. నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్, సౌండ్ పొల్యూషన్ వెహికిల్స్‌పై ఉన్న 72 ఈ చలాన్లను వాహన యజమానుల నుంచి జరిమానాలు చెల్లింపు చేశారు. నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్, సౌండ్ పొల్యూషన్ ఉన్నచో కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ కరీముల్లాఖాన్ హెచ్చరించారు.

అతిగా మద్యం సేవించి యువకుడి మృతి

ధర్మపురి, జూలై 2: ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ చౌరస్తా వద్ద నల్ల మల్లేష్ (35) అనే తాపీ మేస్త్రీ సోమవారం రాత్రి అతిగా మద్యం సేవించి నిద్రలో మృతి చెందాడు. దండేపల్లి మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ ఆరు ఏళ్ల క్రితం భార్యకు విడాకులు ఇచ్చి తల్లితో కలిసి ఇక్కడే ఉంటున్నాడు. మద్యానికి బానిసై ఎక్కడపడితే అక్కడే పడుకుంటున్నాడు. గత రాత్రి అతిగా తాగి కమలాపూర్ చౌరస్తా వద్ద పడుకొని ఉండగా నిద్రలోనే మృతి చెందాడు. మల్లేష్ తల్లి పోశవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు.

ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపులు నిలిపివేత

గణేశ్‌నగర్, జూలై 2: ఆర్బీఐ ఆదేశాల ప్రకారం యూపీఐ, సర్వీస్ ప్రొవైడర్లు ఫోన్ పే, పేటీఎం, అమెజాన్ పే, గూగుల్ పే, బ్యాంకుల ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపులు నిలిపివేస్తున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్ తెలిపారు. ఈ క్రమంలో బుధవారం నుంచి టీజీఎన్‌పీడీసీఎల్ వెబ్‌సైట్ www.tgnpdcl.in ద్వారా లేదా టీజీఎన్‌పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా మాత్రమే కరెంట్ బిల్లులు చెల్లించాలని వినియోగదారులకు సూచించారు. టీజీఎస్పీడీసీఎల్ యాప్‌లో గానీ లేదా డిస్కం వెబ్‌సైట్‌లో గానీ బిల్లులు చెల్లించునప్పుడు మీరు ఫోన్ పే, గూగుల్ పే, పేటీ ఎం, లేదా ఇతర యూపీఐని వాడవచ్చు. డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వాలెట్, క్యాష్ కార్డ్ కూడా వాడవచ్చు. ఎన్‌పీడీసీఎల్ బిల్‌డెస్క్ ద్వారా కూడా చెల్లించవచ్చు. ఏమైనా సందేహాలుంటే కరీంనగర్ సర్కిల్ కంట్రోల్ రూమ్ సెల్‌నెం.9440811444లో సంప్రదించాలని ఆయన సూచించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్ రూరల్, జూలై2: కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను మంగళవారం టాస్క్‌ఫోర్స్, కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుతుందన్న సమాచారం మేరకు పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. గొల్లపల్లి నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకుని రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని రూరల్ పోలీసులు హెచ్చరించారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.



ప్రైవేటీకరణ పాపం బీఆర్ఎస్, బీజేపీలదే..

- ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కమిటీ సభ్యుడు గడ్డం తిరుపతి

యైటింక్లయిన్‌కాలనీ, జులై 2: సింగరేణి ప్రైవేటీకరణ పాపం బీఆర్ఎస్, బీజేపీలదని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కమిటీ సభ్యుడు గడ్డం తిరుపతి పేర్కొన్నారు. మంగళవారం ఓసీపీ-1 సైటాఫీస్‌లో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ప్రైవేటీకరణ జరగలేదని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తాడిచర్ల బ్లాక్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించినట్టు తెలిపారు. కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిన విషయాన్ని కార్మికుగు గుర్తించాలని అన్నారు. శ్రావణపల్లి బ్లాక్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని గనులు సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐఎన్‌టీయూసీ పక్షాన గనులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్టు గడ్డం తిరుపతి తెలిపారు. ఈగేట్‌మీటింగ్‌లో పిట్ సెక్రెటరీ వెంకటస్వామి, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, వినయ్, శ్రీనివాస్, తిరుమలేష్, రాజన్న, ఆరిఫ్, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

యైటింక్లయిన్‌కాలనీ, జులై 2: ప్రైవేట్ డ్రైవర్ల సీఎంపీఎఫ్ సమస్య పరిష్కరించడంతో పాటు వేతనాలు పెంచకుంటే సమ్మె చేయకతప్పదని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఉల్లి మొగిలి పేర్కొన్నారు. మంగళవారం ఓసీపీ-3 కృషి భవన్‌లో ప్రైవేట్ డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022లో 18 రోజుల సమ్మె చేస్తే దిగివచ్చిన యాజమాన్యం 12 డిమాండ్లను అంగీకరిస్తూ అగ్రిమెంట్ చేసుకున్నదని, రెండేళ్ళు కావస్తున్నా అమలు చేయడంలేదన్నారు. జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకున్నా ఇస్తున్నట్టు డ్రైవర్లను బలవంతంగా సంతకాలు తీసుకోవడం అన్యాయమైన విషయమన్నారు. పని నుంచి తీసేస్తామని బెదిరించడం దుర్మార్గమని, ఒక్క డ్రైవర్‌ను తొలగించినా ఊరుకోబోమని హెచ్చరించారు. కాంట్రాక్టు డ్రైవర్లకు మద్దతుగా ఈనెల 10 నుంచి సీఐటీయూ చేపట్టనున్న ఆందోళనకు కలసిరావాలని ఉల్లి మొగిలి పిలుపునిచ్చారు. సీఎంపీఎఫ్ అమలుచేయాలని, బోనస్ చెల్లించాలని, డ్రైవర్ల కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నరేష్, రాజ్‌కుమార్, రామన్నపటేల్, సతీష్, సంపత్, ఆనంద్, నాగరాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బీఎంఎస్ ఆర్జీ-2 కమిటీ ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ, జులై 2: బీఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆర్జీ-2 ఏరియా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన ఏరియా జనరల్ బాడీ సమావేశంలో 10మందితో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏరియా ఉపాధ్యక్షుడిగా వడ్డెపల్లి కుమారస్వామి, కార్యదర్శిగా ప్రమోద్ కాషల్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా చిర్ర ఆంజనేయులు, నీలం రవి, తుంగ జనార్ధన్, ధరావత్ తిరుపతి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, జంగపల్లి సతీష్, శ్రీమన్నారాయణ, కోశాధికారిగా అబ్బోజు శివాజీలు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, జాతీయ కార్యవర్గ సభ్యుడు రమాకాంత్, నాయకులు సారంగపాణి, రవీందర్‌లు పాల్గొన్నారు.

విధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

రామగిరి, జూలై 2: టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డిపై మంగళవారం సీఎండీ బలరాంనాయక్‌కు రత్నాపూర్ ఎంపీటీసీ దర్శులా రాజ్‌సంపత్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సింగరేణి నిబంధనలను అతిక్రమించి ఎలాంటి సెలవు పెట్టకుండా మస్టర్ పడి సొంత పనులకు వెళ్తున్నాడని, ఇలా అనేక మార్లు వెళుతూ సింగరేణికి నష్టం కలిగించాడని ఫిర్యాదులో పేర్కొన్నాట్లు తెలిపారు. సంస్థకు నష్టంచేస్తున్న రాజిరెడ్డిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని కోరారు.

క్విజ్‌పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

రామగిరి, జూలై 2:ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్విజ్‌పోటీల విజేతలు మంగళవారం ఆర్జీ-3,ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు బహుమతులను అందజేశారు. ఈ మేరకు జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జీఎం ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు కొటరవీందర్‌రెడ్డి, నాయకులు ఎంఆర్‌సీ రెడ్డి, అధికారులు వెంకటరమణ, రాజారెడ్డి, శ్రీనివాసులు, శేఖర్‌బాబు, ముప్పిడి రవీందర్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్జీ-3,ఏపీఏ డివిజన్‌లో సమస్యలపై జీఎంలకు వినతి

రామగిరి, జూలై 2: సింగరేణి ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలు, ఏఎల్‌పీలో కార్మికుల ఇబ్బందులపై మంగళవారం ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లులకు వేర్వేరుగా వినతి పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి నుంచి ఓసీపీ-2, ఏఎల్‌పికి వెళ్ళే ప్రధాన రహదారులు అధ్వాన్నంగా మారిందన్నారు. ఫీల్టర్‌బెడ్ నిర్మాణం చేపట్టి చాల సంవత్సరాలు కావస్తుందని దానికి మరమ్మతులు చేపట్టాలని, కాలనీల్లో సులభ్‌కాంప్లెక్స్‌లు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఏఎల్‌పీకి సంబంధించి బదిలీ వర్కర్స్‌కు వేరే మైన్స్‌లో జనరల్ మజ్దూర్ కన్వర్షేషన్ ఉత్తర్వులు వచ్చినా కాని ఏఎల్‌పిలో రావడం లేదన్నారు. అన్ని గనుల మాదిరిగానే ఏఎల్‌పికి సర్ఫేస్ మజ్దూర్‌లను కల్పించాల్సింది తెలిపారు. దీంతోపాటు పలు డిమాండ్‌లతో కూడిన అంశాలను లిఖిత పూర్వకంగా జీఎంల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సత్రం సమ్మయ్య, కుమారస్వామి, మనోహర్, కొమురయ్య, రవి కుమార్, అనిల్, సర్వంనాయక్, రమేష్, హరికృష్ణ, శంకర్, సదానందం, రాజకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా..

13లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాలి - వర్షాకాలంలో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు - సీఎండీ ఎన్ బలరాం


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ ఎన్ బలరాం

గోదావరిఖని, జూలై 2: సింగరేణి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 72మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలుగా ఈ వర్షాకాలంలోనూ ఉత్పత్తికి విఘాతం కలగకుండా రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, అలాగే రోజుకు 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు చేయాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం ఏరియా జీఎంలకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో ఉత్పత్తిపై, నూతన ప్రాజెక్టులు, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు,ఇతర కంటిన్యూయస్‌మైనర్ల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి నష్టం వాటిల్లకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్టపరచుకోవాలని, క్వారీల్లో నిలిచిన వర్షం నీటిని పంపింగ్ చేయాలని, ఏదైనా షిఫ్టులో వర్షం వల్ల ఉత్పత్తికి నష్టం కలిగితే మరుసటి షిఫ్టులో భర్తీ చేయాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని ఏరియాలకు అవసరమైన యంత్రాలను, ఓవర్ బర్డెన్ తొలగించడానికి ఏజెన్సీల నియామకం వంటివి పూర్తి చేశామని, ఏరియా యాజమాన్యాలు మరింత శ్రద్ధ వహిస్తూ లక్ష్యా మేర బొగ్గు ఉత్పత్తి, బొగ్గుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుందని, దీనిలో మరో ఐదేళ్లలో మొత్తం 10గనులు ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందని, దీనికోసం సన్నాహాలు ముమ్మరం చేయాలన్నారు. ఈ ఏడాది మరో మూడు నెలల్లో ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ గనులకు సంబంధించిన మిగిలిన అనుమతులు, ఏర్పాట్లను కాలక్రమ పట్టిక ద్వారా పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులందరూ 8గంటల పూర్తి సమయం పనిచేసే విధంగా చైతన్యపరచాలని అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డీ సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్), ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) జీ వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం (కోఆర్డినేషన్) జీ దేవేందర్, జీఎం(సీపీపీ) రవికుమార్, కార్పొరేట్ ఏరియా జీఎంలు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బొగ్గు వేలం ప్రక్రియ రద్దు చేయాలి : ఏఐటీయూసీ


సీహెచ్‌పీలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, జులై 2: బొగ్గు బ్లాక్‌ల వేలం ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్జీ-2 పరిధిలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లపై గేట్‌మీటింగ్‌లు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడారు. నామినేషన్ పద్ధతిలో రాష్ట్ర పరిధిలోని బొగ్గు గనులు సింగరేణికి కేటాయించబడేవని, కానీ 2015 ఎన్‌డీఏ ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టం అమలులోకి తెచ్చి వేలం వేస్తున్నదని, ఈచట్టానికి బీఆర్ఎస్ ఎంపీలు మద్దతుగా నిలిచారని నాయకులు తెలిపారు. కోయగూడెం బ్లాక్‌ను అరబిందో, సత్తుపల్లి ఓసీ-3 బ్లాక్‌ను అవంతిక కంపెనీలకు దక్కేలా బీఆర్ఎస్ సహకరించిన ట్టు నాయకులు ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు వేలంను వ్యతిరేకిస్తున్నామని చెప్పిన కాంగ్రెస్ వేలం కార్యక్రమానికి హాజరుకావడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని, సకల జనుల సమ్మెతో ఉద్యమానికి స్ఫూర్తి నింపిన సింగరేణి కార్మికులు సంస్థను కాపాడుకునేందుకు మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. రాష్ట్ర పరిధిలోని గనులు సింగరేణికి దక్కేలా కాంగ్రెస్ చర్యలు తీసుకో వాలని నాయకులు డిమాండ్ చేశారు. గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాకు కార్మిక వర్గం కదలిరావాలని పిలుపునిచ్చారు. వేర్వేరుగా జరిగిన ఈ గేట్ మీటింగ్‌లలో ఎల్ ప్రకాష్, రాజారత్నం, జీ రవీందర్, అన్నారావు, శ్యాంసన్, సాంబశివరావు, బుర్ర తిరుపతి, మహేందర్, రవికుమార్, రాజు, సంపత్, శంకర్, నసీమొద్దీన్‌ఖాన్ పాల్గొన్నారు.

ఓసీపీ-3ని సందర్శించిన అంతర్జాతీయ బృందం


ఓసీపీ-3 ప్రాజెక్టు వద్ద అంతర్జాతీయ బృందం ప్రతినిధులు

యైటింక్లయిన్‌కాలనీ, జులై 2: పర్యావరణ ప్రభావ అంచనాపై అధ్యయనం చేస్తున్న అంతర్జాతీయ బృందం మంగళవారం ఓసీపీ-3 ప్రాజెక్టును సందర్శించింది. భారతీయ సాంకేతిక, ఆర్థిక సహకార, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఈపీటీఆర్ఐ), ఐటీఈసీలో భాగంగా పర్యావరణ ప్రభావ అంచనాపై రెండు వారాల అంతర్జాతీయ శిక్షణ నిర్వహిస్తున్నది. ఈశిక్షణలో ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ దేశాలు, శ్రీలంక, ఇరాన్, తజికిస్థాన్‌లకు చెందిన 30 మంది సీనియర్ నిపుణులున్నారు. ఈబృంద సభ్యులు ఓసీపీ-3 ప్రాజెక్టును వ్యూపాయింట్ ద్వారా పరిశీలించి, బొగ్గు ఉత్పత్తి, బ్లాస్టింగ్ విధానం, సమ్మర్ స్టోరేజీ, సీహెచ్‌పీ నుంచి బొగ్గు రవాణాలను పరిశీలించారు. వివరాలను ఆయా విభాగాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. బృందం వెంట పీఓ మధుసూదన్, ఎస్టోటూ జీఎం వెంకటేశ్వ రరావు, అధికారులు నరసింహారావు, ఎస్టీఎం హసానీ, సురేష్‌బాబు ఉన్నారు. కాగా, ఆర్జీ-3 జీఎం సూర్యనారాయణను బృందం సభ్యులు కలిశారు. వారికి సింగరేణి వివరాలు, పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

రక్షణతో కూడిన ఉత్పత్తికే ప్రాధాన్యం : ఆర్జీ-3 జీఎం


సమావేశంలో మాట్లాడుతున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి, జూలై 2: రక్షణతో కూడిన ఉత్పత్తికే సింగరేణి ప్రాధాన్యతను ఇస్తుందని ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో రక్షణ, బొగ్గు ఉత్పత్తి, రవాణా అంశాలపై ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయ న మాట్లాడారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధిం చాలన్నారు. సమష్టి కృషితో ప్రణాళికా బద్ధంగా ఉత్పత్తి లక్ష్యాలను చేదించాలని తెలిపారు. వర్ష కాలంలో తగిన ఏర్పాట్లను చేపట్టాలని సూ చించారు. అధికారులు శ్రీని వాసులు, వై.వి శేఖర్‌బాబు, వెంకటరమణ, చంద్రశేఖర్, జనార్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, ఉదయ్‌హరిజన్, రామారావు, సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల్లో క్రమశిక్షణ అవసరం

రామగిరి, జూలై 2: చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రమశిక్షణతో విధులను నిర్వహించాలని ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం ఎంవీటీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కారుణ్య ఉత్తర్వులు అందుకున్న 69 మంది ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం లభించడం అదృష్టంగా భావించాలన్నారు. సంస్థ కల్పించే శిక్షణను సద్వినియోగం చేసుకొని క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాలని సూచించారు. అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వహించాలని పేర్కొన్నారు. శిక్షణ కాలం పూర్తి అయిన వెంటనే విధుల్లో చేరాలని కోరారు. సంస్థ పురోగతికి కృషి చేయాలని సూచించారు. రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సత్యనారాయణ, మల్లన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై డీఎల్‌పీవో విచారణ

పెద్దపల్లి రూరల్, జూలై 2: మండలంలోని పెద్దబొంకూర్ గ్రామపంచాయతీ ఖజానా నుంచి నిధులు దుర్వినియోగం అయ్యాయని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం డీఎల్‌పీవో వేణుగోపాల్ విచారణ చేపట్టారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ కార్యదర్శిల నుంచి వివరాలు సేకరించి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు డీఎల్‌పీవో వేణుగోపాల్ తెలిపారు.

పకడ్బందీగా విచారణ చేపట్టాలి..

పెద్దబొంకూర్ గ్రామపంచాయతీ నిధులు రూ.లక్ష79వేల18 దుర్వినియోగం అయ్యాయని 2021లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా 15 రోజుల్లో జమ చేస్తామని చెప్పి రెండున్నర ఏళ్లు గడిచాయని, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఎంపీటీసీ మిట్టపల్లి వసంత-వెంకటేషం డీపీవోకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా విచారణ చేపట్టి దుర్వినియోగం అయిన నిధులను రికవరి చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

ఉద్యమకారుల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలి

మంథని, జూలై 2: తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఝార్ఖండ్ రాష్ట్రం తరహాలో పెన్షన్ అందించాలని తెలంగాణ ఉద్యమకారుల నాయకురాలు సువర్ణ సులోచన, సీనియర్ న్యాయవాది మాదాటి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఉద్యమకారులను గుర్తించి నివాస భూమి, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉచిత బస్సు పాసులు అందించి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు తోకల మల్లేష్, చిదురాల మధుకర్‌రెడ్డి, ఎస్‌కే ముజీబ్, మిరియాల రామిరెడ్డి, దాసరి శంకర్, బొడ్డు వెంకటేశ్వర్లు, ఎస్‌కె చాంద్ పాషాలు పాల్గొన్నారు.

పట్టణాలను అభివృద్ధి చేసే దిశగా చర్యలు

- వార్డు సందర్శనలో ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిటౌన్, జూలై 2: పట్టణాలను అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని 23,4 వార్డుల్లో సందర్శించిన అనంతరం మాట్లాడారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం కోసమే ప్రజల వద్దకు నేరుగా వెళ్లడం జరుగుతుందన్నారు. వార్డులోని సమస్యలను క్షేత్ర స్థాయిలో దశలవారీగా పూర్తి చేస్తానని ఇందు కోసం ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు వివరించారు. త్వరలోనే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. వార్డుల్లో డ్రైనేజ్ సమస్య, రోడ్డు సమస్యలు రానున్న రెండు నెలల్లో పూర్తిచేస్తామన్నారు. 22 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకువచ్చినా పరిష్కరిస్తామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలు పర్యటించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఉప్పు రాజు, భూతగడ్డ సంపత్, కొమ్ము సుధాకర్, సయ్యద్ మస్రత్, జగదీష్, బొడ్డుపెల్లి శ్రీనివాస్, ఆడేపు శ్రీనివాస్, శ్రీకాంత్, కొంరయ్య, తదితరులున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలి

ఎలిగేడు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణరావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు, జూలై 2 : ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ తానిపర్తి స్రవంతిమోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే విజయరమణరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఐదేళ్ల కాలంలో పనిచేసిన ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టి కృషి ఫలితమే అభివృద్ధికి ఆనవాళ్లుగా మిగిలాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరోసారి ఎన్నికల్లో గెలుపొంది ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఎలిగేడు మండలానికి పోలీస్‌స్టేషన్, జూనియర్ కళాశాల, పీహెచ్‌సి 30పడకల ఆసుపత్రిగా మార్చాలని ఎంపీపీ స్రవంతి ఎమ్మెల్యే విజయరమణరావుకు విన్నవించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి మేనిఫెస్టోలో పొందుపర్చినవి తప్పకుండా చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కాగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావును స్వాగతిస్తూ ఘన సన్మానం చేశారు. ఆయన జడ్పీ చైర్‌పర్సన్ మండిగ రేణుకరాజనర్సు, ఎంపీపీ తానిపర్తి స్రవంతిమోహన్‌రావు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ వివిధ శాఖల అధికారులు సిబ్బంది సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వనమహోత్సవంలో మొక్కలు నాటారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ ఆధునీకరణ, తహసీల్దార్ కార్యాలయానికి ప్రహరి గోడ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ప్రజాసేవకులు పదవులు అవసరం లేదని ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రాంతీయ అభిమానం ఉన్నవాన్ని ఎలిగేడు, జూలపల్లి మండలాల అభివృద్ధికి పదవి ఉన్నప్పుడు కాకుండా పదవి లేనప్పుడు సైతం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వనమహోత్సవంలో ఆయన మొక్కలు నాటారు. మంగళవారంతో పదవీచ్యుతులైన ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతిమో హన్‌రావు, జడ్పీవైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక రాజనర్సు, బీఆర్ఎస్ నాయకుడు నల్ల మోనో హర్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్‌రావు, తహసీల్దార్ స్వర్ణ, ఎంపివో అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

- సీఐ వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు

మంథని, జూలై 2: గంజాయిని అరికట్టేందుకు పోలీసు సర్కిల్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంథని సీఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. మంథని పోలీసులు మున్సిపల్ పరిధిలోని బోయినిపేట, దుబ్బగూడెం, గొల్లగూడెం ప్రాంతాల్లో మంగళవారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఈప్రాంతాల్లోని వాహనా పత్రాలను పరిశీలించడం తోపాటు తనిఖీలు చేశారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గంజాయి విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి నిర్మూలణకు ప్రజలు సహకరించాలన్నారు. గుడుంబా, గుట్కాలు విక్రయించిన, సేవించిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటకృష్ణ, పోలీసులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

పాలకుర్తి, జూలై 2: గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని పాలకుర్తి ఎంపీడీవో పొల్సాని శశికళ అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో రామరావుపల్లి గ్రామ పంచాయతీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉపాధిహామీ పనులపై ప్రత్యేక పరిశీలన అవసరమని అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలన కిందికి వచ్చాయని పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె పేర్కొన్నారు.

ఖని ఆలయాలకు రూ.10లక్షల విరాళం

కోల్‌సిటీటౌన్, జూలై2: గోదావరిఖని కోదండ రామాలయం, శివాలయంకు ఎన్ఆర్ఐ భక్తుడు మంగళవారం కానుక అందజేశారు. అమెరికాలో ఉద్యోగంలో స్థిరపడిన రామగుండం మండలం కుక్కలగూడూరుకు చెందిన ఎన్ఆర్ఐ పోతరాజుల రాధాకిషన్-అంబికాదేవి దంపతులు, కుమారుడు శ్రీచక్రధర్‌లు కోదండ రామాలయం, శివాలయం రాజగోపురాలకు రూ.10లక్షల విరాళం చెక్కును ఆలయ ఈవో ముద్దసాని శంకరయ్య, ప్రధాన అర్చకులు మధుసూధనాచార్యులు, అర్చకులు శశిధరచార్యులు, అత్తైణ చంద్రశేఖర శర్మలకు అందజేశారు. ఆలయాల రాజగోపురాలకు రూ.10లక్షల విరాళం అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులు, వారి కుమారుడిని అర్చకులు ఆశీర్వదించి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలకు కూలర్ అందజేత

మంథని, జూలై 2: దివంగత లోకే రాము జ్ఞాపకార్థం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు లోకే మనోహర్, లోకే శరత్‌లు మంగళవారం వాటర్ కూలర్ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, కాంగ్రెస్ నాయకుడు టక్కేగారి రాధాకృష్ణ, ఉపాధ్యాయులు దహగం లక్ష్మి, శ్రీదేవి, రేపాల రమేష్, సుజాత, రేణుక, విజయకుమార్, చంద్రమౌళి, మంతెన కృష్ణ, ఫక్రుద్దీన్, రమేష్‌లు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సందర్శన

కోల్‌సిటీటౌన్, జూలై 2: గోదావరిఖనిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలతో పాటు పలు హాస్టళ్లను నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్స్ కమిటీ మంగళవారం సందర్శించింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పాఠశాలలోని, హాస్టళ్ళలోని విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాలను సంబంధిత అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామన్నారు. కమిటీ జిల్లా అధ్యక్షులు మహేందర్‌గౌడ్, కనకయ్య, కిరణ్, విజయ్, వంశీ, రామరాజు, సాయికృష్ణ , సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలకు హైకోర్టు నోటీసు

కోల్‌సిటీటౌన్, జూలై 2: గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ యాజమాన్యానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తోందంటూ హైకోర్టులో కోట కుమార్ గత నెలలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సీబీఎస్ఈ చైర్మన్, ఆర్జేడీ, కలెక్టర్, జిల్లా, మండల విద్యాధికాకరులతో పాటు సంబంధిత విద్యాసంస్థ యాజమాన్యానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విద్యాసంస్థ నిర్వహణను నిలిపి వేయాలని అధికారులను మధ్యంతర ఉత్తర్వులు ద్వారా కోర్టు ఆదేశించినట్టు కోట కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

మృతుడి కుటుంబానికి కౌశిక హరి పరామర్శ

పాలకుర్తి,జులై 2: మండలం పరిధిలోని జయ్యారం గ్రామానికి చెందిన నిరుపేద తాళ్ల వెంకటేష్ (22) ఇటీవల క్యాన్సర్ వ్యాదితో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కేశోరాం కాంట్రాక్టు గుర్తింపు సంఘం అధ్యక్షుడు కౌశిక్ హరి మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు,గ్రామస్తులున్నారు.

విద్యుదాఘాతంతో మూడు కోతులు మృతి

పాలకుర్తి, జూలై2: మండల పరిధిలోని బసంత్‌నగర్ నుంచి ఈసాల తక్కళ్లపల్లి వరకు రోడ్డు నిర్మాణం పనులు జరుగుతుండగా మంగళవారం విద్యుదాఘాతంతో మూడు కోతులు మృతిచెందాయి. రోడ్డుకు ఇరువైపుల సదరు కాంట్రాక్టర్ కందకాలు తవ్వడంతో విద్యుత్ వైర్లు బయట పడ్డాయి. వాటిని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వదలి వేయడంతో మంగళవారం ఆ విద్యుత్ వైర్లను తాకిన మూడు కోతులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ బయటపడ్డ విద్యుత్ వైర్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

కేసీఆర్‌ను కలిసిన పుట్ట మధు


కేసీఆర్‌తో జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని, జూలై 2: బీఆర్ఎస్ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లతో పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పుట్ట మధు మంగళవారం భేటీ అయ్యారు. జడ్పీ చైర్మన్ల పదవీకాలం పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఎరవెల్లిలోని కేసీఆర్ ఫాం హౌస్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పుట్ట మధు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేసీఆర్, కేటీఆర్‌లు పుట్ట మధు ఆత్మీయ సన్మానం చేయగా ఆయన వారికి జడ్పీ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసినట్లు వెల్లడించారు.

కరపత్రం ఆవిష్కరణ

పెద్దపల్లిటౌన్, జూలై2: విరసం ఆవిర్భావ దినోత్సవ సదస్సు పోస్టర్‌ను మంగళవారం అమరవీరుల స్తూపం వద్ద విరసం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామిలు మాట్లాడుతూ పదేళ్ల మోదీ పాలనలో హిందుత్వ కరణ, కార్పొరేటీకరణ పెరిగాయని, వాటికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు ఉధృతమయ్యాయన్నారు. జూలై 4న హైదరాబాద్‌లో జరిగే సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, శ్రీపతి రాజగోపాల్, నారా వినోద్, మెంబెర్ సత్యనారాయణ మెంబెర్, బండారి రాజలింగం, ముడిమడుగుల మల్లన్న, గుమ్మడి కొమురయ్య గాండ్ల మల్లేశం వెల్తురు సదానందం, పులిపాక రవీందర్, భూపెల్లి సుధాకర్, దస్తగిరి తదితరులున్నారు.

బీజేపీ సీనియర్ నాయకుడు రాజు మృతి

పెద్దపల్లిటౌన్, జూలై 2: బీజేపీ సీనియర్ నాయకులు పిన్నింటి రాజు సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆయన ఆరు నెలలుగా లివర్, కిడ్నీ సమస్యలతో చికిత్స పొందుతున్నాడు. ఇటీవల హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆయన నియోజకవర్గ కన్వీనర్‌గా ఉన్నాడు. ఆయన గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గీయుడిగా ముద్ర వేసుకున్నాడు.

మంగళవారం ఆయన మృతదేహాన్ని స్వగ్రామం బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహిం చారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, నాయకులు మీసా అర్జున్‌రావు, కర్రె సంజీవ్‌రెడ్డి, పర్శసమ్మయ్య నివాళులు అర్పించారు.

రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

ఎలిగేడు, జూలై 2: రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సోమవారం స్థానిక రైతువేదికలో సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీ కాంతారావు, పీఏసీఎస్ చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డిలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు సలహాలు అందించి రైతులు లబ్ధిపొందాలన్నారు. సమావేశంలో సహకార సంఘం పాలక వర్గ సభ్యులు, ఈవో విక్రమ్, సిబ్బంది పాల్గొన్నారు.

కులాంతర వివాహ నిధులను విడుదల చేయాలి

పెద్దపల్లి రూరల్, జూలై 2: రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం తరఫున అందించే రూ.2లక్షల 50 వేలను మూడేళ్లుగా ఇవ్వడం లేదని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రవిందర్ విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ కమిటీ మాజీ సభ్యులు కొంకటి లింగమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పెద్దపల్లి, గోదావరిఖని అంబేద్కర్ భవన నిర్మాణాల కోసం నిధులు విడుదలైనా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.